క్లుప్తంగా

బాధిత కుటుంబానికి సహాయం



బాధిత కుటుంబానికి దుస్తులు, నిత్యావసర సరకులు అందిస్తున్న సాయికుమార్, రేవం

దత్తిరాజేరు: మండలంలోని టి.భూర్జవలస లో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పో యిన చింతగడ ప్రసాద్ కుటుంబానికి సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సహాయం అందజేసింది.ఆ ఫౌండే షన్ అధ్య క్ష,కార్యదర్శులు సాయికుమార్, రేవంత్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శిం చారు. పది కిలోల బియ్యం, వెయ్యి రూపా యల నగదు, దుస్తులు,నిత్యావసర సరకులు అందజేశారు.

పరామర్శ



గోపాలకృష్ణ మాస్టారు కుటుంబీకులతో మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట: జామి మండల కేంద్రానికి చెందిన గోపాలకృష్ణ మాస్టారు కుమారుడు ఇటీవల అనా రోగ్యంతో మరణించాడు. విషయం తెలుసుకున్న జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు శనివారం జామి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో జామి మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రవికుమా ర్, జెడ్పీటీసీ గొర్లె సరయు, ఎంపీపీ సబ్బవ రపు అరుణ, నాయకులు పాండ్రంకి సంజీవి, అల్లు పద్మ, తదితరులున్నారు.

గోకులాల పరిశీలన



గోకులం షెడ్డును పరిశీలిస్తున్న పీడీ శారదాదేవి

గజపతినగరం రూరల్: గంగచోళ్లపెంట గ్రామంలో ఉపాధి హామీ నిధులతో చేపడు తున్న గోకులాల షెడ్లు, ఫారం పాండ్‌లు, ఇం కుడు గుంతలు,రింగ్ ట్రెంచ్ పనులను జిల్లా డ్వామా పీడీ ఎస్.శారదాదేవి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె పాడి రైతులతో మాట్లాడుతూ గోకులాల షెడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచిం చారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు అవసరమయ్యే పనులను చేపట్టడానికి ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఉపాధి సిబ్బందిని ఆమె ఆదేశించారు. చెరువులు,సాగునీటి కాలు వలతో పాటు మామిడి ,జీడితోటల్లో గట్లు వేయడం వంటి పనులను చేపట్టాలన్నారు. ఆమె వెంట ఏపీఓ కె.రామారావు, ఫీల్డ్ అసి స్టెంట్ సత్యనారాయణ, తదితరులున్నారు.

ఆర్థో మెగా మెడికల్ క్యాంప్

శృంగవరపుకోట: స్థానిక సంజీవని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో డాక్టర్ మళ్ల వేణు, డాక్టర్ ఏ.చంద్రశేఖర్ నేతృత్వంలో శనివారం ఉచిత ఆర్థో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహిం చారు. శిబిరంలో 250మందికి సేవలందిం చారు. 14 మందికి మోకాలి మార్పిడి, నలుగురికి తుంటి కీలు మార్పిడి శస్త్రచికిత్స లు అవసరమని గుర్తించారు. రూ.2లక్షలు ఖర్చు అయ్యే కీళ్ల మార్పిడి చికిత్స లక్ష రూపా యలకు చేస్తామని, తుంటి మార్పిడి శస్త్ర చికిత్స ఆరోగ్యశ్రీలో చేస్తామని వివరించారు.

రైతుల నుంచి టమాటా కొనుగోలు



తాటిపూడిలో రైతు నుంచి టమాటా కొనుగోలు చేస్తున్న ఈఓ సంతోష్

శృంగవరపుకోట: టమాటా పంటకు మార్కెట్ లో ధర పడిపోవడంతో టమాటా రైతులు గగ్గో లు పెడు తున్నారు. ప్రభుత్వ సూచనల మేరకు జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రైతుల నుంచి నేరుగా టమా టా కొనుగోలుకు సిద్ధమ య్యింది. మార్కెటింగ్‌శాఖ సంచాలకులు బి.ర వికిరణ్ ఆదేశాల మేరకు స్థానిక రైతుబజార్ ఈఓ సంతోష్ గంట్యాడ మండలంలోని తాటి పూడి గ్రామంలో ప్రసాద్ అనే రైతు నుంచి, గజపతి నగరం మండలంలో సీతారాంపురరం లో రైతు శ్రీనివాస్ నుంచి 31.25క్వింటాళ్ల టమాటాను శనివారం కొనుగోలు చేశారు. రైతులకు కిలోకు రూ.8 చొప్పున మద్దతు ధర చెల్లించినట్లు ఈఓ తెలిపారు.

రైతుల కష్టం దళారుల పాలు

- నేటికీ ప్రారంభం కాని అపరాల కొనుగోలు కేంద్రాలు
- గత్యంతరం లేక దళారులకు పంట విక్రయించుకుంటున్న రైతులు
- పట్టించుకోని ప్రభుత్వం
- రైతులకు దక్కని మద్దతు ధర
- క్వింటాల్‌కు రూ.1,200 నుంచి రూ.1,500 నష్టపోతున్న అన్నదాతలు



సోంపురంలో రైతుల నుంచి అపరాలను కొనుగోలు చేస్తున్న వ్యాపారులు

లక్కవరపుకోట: ఎండనక, వాననక ఆరుగాలం కష్టించి పంటలు సాగు చేసే రైతన్నలు కూటమి ప్రభుత్వంలో దగాపడుతున్నారు. రైతన్నల రెక్కల కష్టం దళారుల పాలవుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల అన్నదాతలు భారీగా నష్టపోవాల్సి వస్తోంది. అన్నదాతలను ఆదుకునే నాథుడే ఈప్ర భుత్వం లో కరువయ్యాడు. పంటలకు పెట్టుబడి సాయం అందించడంలో విఫలమైన ప్రభుత్వం కనీసం వారు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు కూడా ముం దుకు రాకపోవడంతో రైతాంగం తీవ్రనిరాశలో ఉం ది. ప్రతీ రైతుకు ఏడాదికి పెట్టుబడి సాయంగా రూ.20వేలు అందిస్తాం, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ధరకు పంటలను కొనుగోలు చేస్తామని ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వ పెద్దలు దారుణంగా విఫలమయ్యారు.రబీ సీజన్‌కు సంబంధించి అపరా లు సాగు చేసిన రైతులు పంటను విక్రయించు కునేందుకు ప్రభుత్వం నేటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. ఎస్.కోట నియోజకవర్గంలోని కొత్తవలస, జామి,ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట మండలాల్లో 9,370 ఎకరాల్లో రైతులు మినప, పెసర పంటను సాగు చేశారు. ఇప్పటికే పంటకోత లు, నూర్పులు దాదాపు పూర్తికావచ్చాయి. పంటను విక్రయించుకునేందుకు ఎక్కడా ప్రభుత్వ కొను గోలు కేంద్రాలు లేకపోవడంతో గత్యంతరం లేక దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. గత వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ నియోజకవర్గంలో అపరాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు మద్దతు ధర చెల్లించి పంటను కొనుగోలు చేశారు. గతంలో ఎస్. కోట నియోజకవర్గానికి సం బంధించి జామి మండల కేంద్రంలో కొనుగోలు కేం ద్రం ఏర్పాటు చేశారు.

ఎస్.కోట నియోజకవర్గంలో మినప పంట సాగు వివరాలు		
మండలం	రైతులు	సాగుచేసిన విస్తీర్ణం (ఎకరాల్లో)
ఎస్.కోట	638	813
కొత్తవలస	901	532
జామి	1,513	2,039
ఎల్.కోట	2,663	1,532
వేపాడ	563	990
మొత్తం:	6,278	5,906

పెసర పంట సాగు వివరాలు		
మండలం	రైతులు	సాగుచేసిన విస్తీర్ణం (ఎకరాల్లో)
ఎస్.కోట	538	677
కొత్తవలస	96	47
జామి	595	623
ఎల్.కోట	2,092	1,286
వేపాడ	602	831
మొత్తం:	3,923	3,464



సోంపురంలో ఓ దళారి కొనుగోలు చేసిన అపరాలు

రైతులను దోచుకుంటున్న దళారులు

ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో రైతులు పంటను తమ ఇళ్లలో నిల్వచే యలేక దళారులకు విక్రయించుకోవాల్సి వస్తోంది. ఇదే అదునుగా దళారు లు రైతులను దోచుకుంటు న్నారు. ప్రభుత్వం పెసర పంటకు క్వింటాల్ రూ.8,682, మినుములు క్వింటాల్ రూ.7,400గా మద్దతుధర ప్రకటించింది. కానీ రైతుల వద్ద నుంచి దళారులు పెసర క్వింటాల్ రూ.7,300 చొప్పున, మినుములు క్వింటాల్ 6,000 చొప్పున కొనుగోలు చేస్తున్నారు. మినుములు క్వింటాల్‌కు రూ.1,400, పెసర క్వింటాల్‌కు రూ.1,282 చొప్పున రైతులు నష్టపోతున్నారు. అంతే కాకుండా తూకంలో కూడా దళారులు మోసాలకు పాల్పడుతున్నారు.క్విం టాల్‌కు కనీసం నాలుగు కిలోలు అదనంగా దోచు కుంటున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తే మీకు నచ్చితే ఇవ్వండి లేదంటే వేరొక చోటుకు తీసుకుపోయి అమ్ముకొండి అంటూ దళారులు తెగేసి చెబుతున్నా రని రైతులు వాపోతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



కష్టపడి సాగు చేసిన పం టను విక్రయించుకునేం దుకు కూడా కష్టపడాల్సి వస్తోంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడం తో పంటను దళారులకు అమ్ముకోవాల్సి వచ్చింది. పంటను ఇంటిలో ఉంచుకోలేక దళారులకు వారు చెప్పిన ధరకే ఇవ్వాల్సి వచ్చింది. వారు నచ్చినట్లు తూకం వేస్తు న్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు, దళారులు ఇస్తున్న ధరకు చాలా వ్యత్యాసం ఉంది. మా ఇబ్బందులను ఎవరూ పట్టించుకోవడం లేదు.

– కె.సన్యాసిరావు, రైతు, సరిపల్లి గ్రామం, కొత్తవలస

కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తాం..



గతంలో నియోజకవర్గం పరిధిలో జామి మండలం లో అపరాల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశాం. ప్రస్తుతం కొనుగోలు కేం ద్రం ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు నివే దించాం. త్వరలోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తాం.

– ఎల్.విజయ, వ్యవసాయశాఖ కొత్తవలస డివిజన్ ఏడీ

అన్నిశాఖలు సమన్వయంతో పని చేయాలి

- కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరపై సమీక్షలో ఆర్డీఓ సత్యవాణి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ సత్య

చీపురుపల్లి: అన్నిశాఖల అధికారులు సమన్వయం తో పని చేసి పట్టణంలో కనకమహాలక్ష్మి అమ్మ వారి జాతరను విజయవంతం చేయాలని ఆర్డీఓ జి.సత్యవాణి కోరారు. మా ర్చి 2,3,4 తేదీల్లో నిర్వ హించనున్న అమ్మవారి జాతరపై పంచాయ తీరాజ్, రెవెన్యూ, పోలీస్, దేవదాయశాఖ, రక్షిత మంచి నీటి విభాగం తదితర శాఖల అధికారుల తో స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లా డుతూ మూడు రోజుల జాతరలో భక్తులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా చూ సు కోవాల్సిన బాధ్యత అధికారులందరిపై ఉందన్నారు. పారిశు ధ్య నిర్వహణపై పంచాయతీరాజ్‌శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుధ్య కార్మికులను అధిక సంఖ్యలో సిద్ధం చేసుకుని ఎక్కడా చెత్త కనిపించ కుండా చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు గుంపు లుగా ఒకే చోట ఉండకుండా చూడాల్సిన బాధ్యత పోలీస్‌శాఖదేనని అన్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకూడద న్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మూడు రోజు లూ దేవస్థానం వద్ద మెడికల్ క్యాం పులు ఏర్పాటు చేయాలని వైద్యారోగ్యశాఖ సిబ్బం దిని ఆదేశించారు. తహసీల్దార్ ఎన్.రాజారావు, దేవదాయశాఖ ఈఓ బి.శ్రీనివాసరావు, సీఐ జి.శం కరరావు, ఇన్‌చార్జి ఎంపీడీఓ ఐ.సురేష్, ఎస్‌ఐ ఎల్.దామోదరరావు, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్‌ఐ గిరి, ఏపీఈపీడీసీఎల్ ఏఈ ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి పరామర్శ



ఉపాధ్యాయుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

చీపురుపల్లి రూరల్ (గరివిడి): గరివిడి మండలం లోని కొండదాడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపా ధ్యాయుడిగా పనిచేసిన శేరిపేట గ్రామానికి చెందిన గొలగాన రమణారావు శుక్రవారం గుండెపోటుతో మరణించారు. ఈవిషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శనివారం శేరిపేట వెళ్లి ఉపాధ్యాయుడి కుటుంబాన్ని పరామ ర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామ ర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ నాయకు లు, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొనిశ కృష్ణంనాయుడు, వైస్ ఎంపీపీ జి.శ్రీరాములునాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు లెం క శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వల్లిరెడ్డి శ్రీనివాసులనాయుడు, మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఉన్నారు.

2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం



నిర్వాసితులతో సమావేశమైన ఆర్డీఓ కీర్తి, తహసీల్దార్ నీలకంఠరావు

కొత్తవలస: పెందుర్తి–బౌడారా(బొడ్డవర) (516బి) రోడ్డు విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం అందజేస్తామని విజయనగరం ఆర్డీఓ దాట్ల కీర్తి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలోని పెన్షనర్ల భవనంలో చింతలపాలెం, మిందిరామచంద్రాపురం, తుమ్మికాపల్లి, వీరభద్ర పురం, నిమ్మ లపాలెం, దత్తి,కొత్తవలస,ఉత్తరాపల్లి గ్రామాలకు చెందిన నిర్వాసితులతో శనివారం సమా వేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ పెందుర్తి–బౌడారా రోడ్డు విస్తరణకు 80.85 ఎకరాల జిరాయితీ భూమి, 21.34 ఎకరాల ప్రభుత్వ భూమి అవసరమైనట్లు గుర్తించామన్నారు. వ్యవసాయ భూమి సెంటుకి రూ.26,500, వ్యవసా యేతర స్థలాలకు గజానికి రూ.6 వేలు చొప్పున పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు.నిర్వాసితుల జాబితాల్లో లేనివారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ బి.నీలకంఠరావు, ఆర్డీఓ కార్యాలయ డీటీలు హరికిరణ్, పద్మ, స్థానిక డీటీ పప్పు హరి,ఆర్‌ఐ రాజేష్ పాల్గొన్నారు.

సోలార్ ఫొటోవాలటైక్‌లో విస్తృత అవకాశాలు



సోలార్ ప్యానల్స్ ఏర్పాటును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న సంస్థ ప్రతినిధులు

- నూతన ఆవిష్కరణలకు దోహదం

చీపురుపల్లి రూరల్(గరివిడి): సోలార్ ఫోటోవాలటై క్‌లో విస్తృత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని గరివిడి అవంతీ సెయింట్ థెరిస్సా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. జాషువాజయ ప్రసాద్ అన్నారు. కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ వైస్ టెక్నాలజీ ఆధ్వర్యంలో శనివారం సోలార్ ఫోటోవాలటైక్ సిస్టం రూపకల్పనపై వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వినూత్నమైన సాంకేతికతను అందిపుచ్చుకో వడానికి, నూతన ఆవిష్కరణలకు సోలార్ ఫోటో వాలటైక్ సిస్టం దోహదపడుతుందన్నారు. ఈ రం గంలో విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకో వాలని సూచించారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పురు షోత్తం మాట్లాడుతూ సౌరశక్తితో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం వలన సహజ వనరుల సద్వినియోగం మరింత పెరుగుతుందన్నారు. ఒక్క రోజులో లభ్య మయ్యే సౌరశక్తి సోలార్ ప్యానల్స్ తయారీ రేటిం గ్ ట్రాకింగ్ అంశాలపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ బి. వెంకటరమణ, ఏవో జి. అని ల్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

గజపతినగరం: మండల కేంద్రంలో సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఆఫౌండేషన్ కార్యదర్శి రేవంత్ ఆదివారం తెలిపారు. మెంటాడ జంక్షన్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపం లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, యువత హాజరై రక్తదానం చేయాలని కోరారు. రక్త దానం ప్రాణదానంతో సమానమని, అపోహలు వీడి ఆరోగ్యవంతులంతా రక్తదానం చేయవచ్చ న్నారు.

ప్రాంగణ నియామకాల్లో 29 మంది ఎంపిక

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి అవంతి సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన ప్రాంగణ నియామకాల్లో 29 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యా రని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్ర సాద్ తెలిపారు. విశాఖపట్నంలో వైద్యరంగానికి చెందిన ఐటీ కంపెనీ ఏసీఎస్ హెల్త్‌కేర్ ఆధ్వర్యం లో నిర్వహించిన ఇంటర్వ్యూలకు కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ విభాగాలకు చెందిన 83 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3 లక్షలు ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఏసీఎస్ హెల్త్‌కేర్ హెచ్‌ఆర్ బృందం కిరణ్, బీమ్‌సింగ్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ,ఏఓ జి.అనిల్‌కుమార్, ప్లేస్మెం ట్ అధికారి అభిలాష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన



పోలింగ్ కేంద్రం వద్ద సెక్టోరియల్ అధికారి శ్రీచరణ్, తహసీల్దార్ రాములమ్మ

వేపాడ: ఈనెల 27న నిర్వహించనున్న ఉత్తరాం ధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేం ద్రాన్ని తహసీల్దార్ జె.రాములమ్మ, సెక్టోరియల్ అధికారి శ్రీచరణ్ శనివారం సందర్శించారు. కేం ద్రంలో విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరీ, ఇతర సదుపాయాలను తదితర అంశా లను పరిశీలించారు. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని అధికారులు తెలిపారు.


ఉత్సాహంగా ఫేర్‌వెల్ డే



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

శృంగవరపుకోట: ధర్మవరం ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న బాలికల జూనియర్ కళాశాల లో ఫేర్ వెల్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం బి.ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ కళాశాలలో ద్వితీయ సంవ త్సరం , ప్రథమ సంవత్సరం విద్యార్థినులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి కళాశా లకు మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక ప్రదర్శ నలు, నృత్యాలతో సందడి చేశారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ



వేపాడ: జాకేరులోపౌష్టికాహార కిట్లు పంపిణీ చేస్తున్న వైద్యాధికారులు

వేపాడ: జాకేరు గ్రామంలో క్షయ వ్యాధి గ్రస్తులకు వేపాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ధరణి ఆధ్వర్యంలో శనివారం పౌష్టి కాహార కిట్లు పంపిణీ చేశారు. జాతీయ క్షయవ్యాధి నిర్మూ లన 100రోజుల కార్యక్రమం లో భాగంగా ఎంఒహెచ్‌ఎఫ్ డిప్యూటీ సెక్రటరీ ఆశిమా భట్నాగర్, టీబీ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ టి.రమేష్, తదితర బృందం పాల్గొని క్షయవ్యాధిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అలాగే అధికారుల బృందం వేపాడ పీహెచ్‌సీని సందర్శించింది. అనంతరం భర్తవానిపాలెంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను పరిశీలించారు. సీహెచ్‌ఓ ఆంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పురిటిపెంటలో..

గజపతినగరం: పురిటిపెంట సచివాలయం 2 పరిధిలోని వెల్ నెస్ సెంటర్‌లో క్షయ వ్యాధి గ్రస్తులకు టీబీ సూపర్ వైజర్ రాము ఆధ్వర్యంలో శనివారం పౌష్టి కాహార కిట్లు, మందులు అందజేశారు. గ్రామస్తులకు క్షయపై అవగాహన కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకులు పైడన్న, ఎంఎల్‌హెచ్‌పీ, ఆరోగ్య కార్యకర్త

కోళ్ల ఫారం మూసివేయాలని ఆందోళన

గ్రామంలో కొన్నాళ్లుగా నిర్వహిస్తున్న కోళ్ల ఫారం వల్ల వ్యాధుల బారినపడుతున్నామని, వెంటనే ఫారం మూసి వేయాలని సరయ్యవలస గ్రామస్తులు శనివారం ఆందోళన చేశారు. గ్రామ స్తులు సాలాపు లక్ష్మణ్, తుంపల అప్పారావు, సాలాపు సంతోష్‌రాజు, గౌరినాయుడు, లక్ష్మి,అప్పల రాము మాట్లాడుతూ కోళ్ల ఫారం నుంచి రాత్రి సమయాల్లో వస్తున్న దుర్వాసనను భరిచలేకపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్ల వ్యర్థాల వల్ల ఈగలు,దోమలు వృద్ధి చెంది వ్యాధులను వ్యాప్తి చేస్తు న్నాయని వాపోయారు. ఉన్న ఫారంతోనే ఇబ్బందులు పడుతుంటే ఇంకా కొత్తవి ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారని, అధికారులు వాటికి అనుమతులు ఇవ్వవద్దని కోరారు.



ఆటపాటలతో విద్యను అందించాలి

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారు లకు ఆటపాటలతో కూడిన విద్యను అందిం చాలని ఎంఈఓ బాల భాస్కరరావు అంగన్ వాడీ కార్యకర్తలకు సూచించారు. 'జ్ఞానజ్యోతి' కార్యక్రమంలో భాగంగా వేపాడ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు రెండోవిడత శిక్షణ శనివారం ప్రారంభిం చారు. ప్రీస్కూల్ పిల్లలకు బోధన, మట్టి, పేపర్లతో బొమ్మల తయారీ, తదితర అంశాలపై రిసోర్స్ పర్సన్లు శ్రీను, వెంకటరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కామేశ్వరి, భాగ్యవతి అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణకు ఇచ్చారు. – వేపాడ



సమస్యలు పరిష్కరించాలని వినతి



ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అం దజేస్తున్న ఎండీఎం నిర్వాహకులు, అప్పారావు

గజపతినగరం: తమ సమస్యలను పరిష్కరిం చాలని కోరుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన నిర్వాహకులు (ఎండీఎం) ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పురం అప్పారావు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ సిబ్బం దికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న రూ.3 వేల గౌరవ వేతనాన్ని రూ.10 వేలకు పెం చాలని, యూనిఫాం ఇవ్వాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరాల చేయాలని, సంక్రాంతి,దసరా, వేసవి సెలవుల్లో వేతనాలు చెల్లించాలని, బకాయి బిల్లు లు చెల్లించాలని కోరారు. ఎండీఎం సంఘ సభ్యు లు ఏ.భాగ్యలక్ష్మి, రమణమ్మ, వెంకటలక్ష్మి, మంగ, తదితరులు పాల్గొన్నారు.

సోంపురంలో పునశ్చరణ దినోత్సవం



లార్డ్ బెడెన్ పావెల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

వేపాడ: మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పునశ్చరణ దినోత్సవం శనివారం నిర్వహించాళు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు లార్డ్ బెడెన్ పావెల్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులరి ్పంచారు. బేసిక్ స్కౌట్ టీచర్ పి.రమేష్ నాయుడు పర్యవేక్షణలో స్కౌట్ విద్యార్థుల విన్యాసాలు, నృ త్యాలు చూపరులను అలరించాయి. వివిధ పోటీలు ఉత్సాహంగా సాగాయి.